క్లుప్తంగా

మెరిసిన 'అభ్యాస్' విద్యార్థులు


కె. గాయత్రి, 591 మార్కులు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): పదో తరగతి ఫలితాల్లో గరివిడిలో గల అబ్యాస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన కె.గాయత్రి 591 మార్కులు, జి.శృతి 590, జి.నిషిత 589, జి.దేదీప్య, బి.భానుప్రసాద్ 589 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ. సుధీర్ అభినందించారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం


విద్యార్థుల నాటిక ప్రదర్శన

వేపాడ: మండలంలోని సోంపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్‌ఎం బి.పి.ఎ.రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించా రు. 2023–24 విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల తో సందడి చేశారు. పిరమిడ్ విన్యాసాలు చేశారు. వాలీ,సుగ్రీవులు, ద్రౌపది స్వయంవరం, లవకుశ, కనువిప్పు అనే నాటికలు ప్రదర్శించారు. అలాగే ధరిత్రి దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శ్యామలాంబ విగ్రహ ప్రతిష్ఠ


ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

గుర్ల: మండలంలోని కోటగండ్రేడులో శ్యామలాంబ అమ్మవారి విగ్రహాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు దర్శించుకున్నారు.

నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠ


నందీశ్వరుడుకు పూజలు చేస్తున్న భక్తులు

లక్కవరపుకోట: మండలంలోని జమ్మాదేవిపేట గ్రామ సమీపంలోని బోజింకివారి కళ్లాల వద్ద నిర్మించిన నందీశ్వర ఆలయంలో నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠకార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయాన్ని బోజింకివారి కుటుంబ సభ్యులు సుమారు రూ.18లక్షలతో నిర్మించారు. తిరుపతిలో ప్రత్యేకంగా ఏకశిలా విగ్రహాన్ని తయారు చేయించి తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. తముడపెద్దలతో తప్పటిగుళ్లతో భారీ ఊరేగింపు నిర్వహించారు.

వేంకటేశ్వరస్వామి సింహద్వారం ప్రారంభం


ఆలయ సింహద్వారంపై శిఖరాలను ప్రతిష్ఠిస్తున్న భక్తులు,పురోహితులు

వేపాడ: స్థానిక శ్రీ దేవీభూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ సింహద్వారాన్ని ఆలయ ధర్మకర్త రాపర్తి చిరంజీవి ప్రసాద్ ఆధ్వర్యం లో సోమవారం ప్రారంభించారు. పురోహితులు ఆలయంలో వినాయక పూజ, సింహద్వారంపై ప్రతిష్ఠించే మూడు శిఖరాలకు ఆలయ ధర్మకర్త, దాతలతో పూజలు,అభిషేకాలు చేయించారు. ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ గ్రామపెద్దలు,దాతలు, భక్తులు సహకారంతో సింహద్వారం నిర్మించామని చెప్పారు. దాతలను, గ్రామపెద్దలను ఆలయ ధర్మకర్త సత్కరించారు. వేపాడ, వల్లంపూడి, నీలకంఠరాజపురం,దబ్బిరాజుపేట, అతవ, వీలుపర్తి, తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు సిద్ధం

బొండపల్లి: విజయనగరం మండలం చెల్లూరు వద్ద మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ జరగనుంది. మండలం నుంచి 5వేల మంది నాయకులు,కార్యకర్తలు ఈసభకు హాజరు కానున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు సభకు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సత్తా చాటిన సర్కారు బడి

- పలుచోట్ల శతశాతం ఉత్తీర్ణత
- ప్రైవేట్ పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాలు
- ఆనందోత్సాల నడుమ విద్యార్థుల తల్లిదండ్రులు

సోమవారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాలు సాధించి ఔరా అనిపించుకున్నారు. పలు ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాలు(కేజీబీవీ), గురుకుల పాఠశాలల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. – సాక్షి నెట్‌వర్క్

- చీపురుపల్లి మండలంలోని చీపురుపల్లి అంబేడ్కర్ గురుకులం నుంచి 79 మంది పరీక్షకు హాజరు కాగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. చీపురుపల్లి బాలికోన్నత పాఠశాల నుంచి 130 మందికి 116 మంది, బాలుర ఉన్నత పాఠశాల నుంచి 217 మందికి 193 మంది, కేజీబీవీ నుంచి 39 మంది హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. పెదనడిపల్లి ఉన్నత పాఠశాలలో 119 మందికి 110 మంది, కర్లాం హైస్కూల్ నుంచి 47 మందికి 43 మంది, పేరిపి హైస్కూల్‌లో 21 మందికి 19 మంది, మెట్టపల్లి హైస్కూల్‌లో 124 మందికి 102 మంది ఉత్తీర్ణత సాధించారు. చీపురుపల్లి బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎల్. గీతిక 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అలాగే బి. నళిని 580, మెట్టపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్. హాసిని 579 మార్కులు సాధించారు.
- మెరకముడిదాం మండలంలో ఉన్న 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన 651 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 639 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, భైరిపురం, ఉత్తరావల్లి, మెరకముడిదాం, బుధరాయవలస జెడ్పీ పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. గర్భాం మోడల్‌స్కూల్‌కు చెందిన గుడివాడ సరస్వతి 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన కొప్పల నీలేష్ 586, మెరకముడిదాం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఎలకల అశ్విని 581 మార్కులు సాధించారు. బిల్లలవలస పాఠశాలలో 82 మంది.. గర్భాంలో 90 మంది..గోపన్నవలసలో 17 మంది.. సాతాంవలసలో 34 మంది.. గరుగుబిల్లి జెడ్పీ పాఠశాలలో 37 మంది పాసయ్యారు.
- గుర్ల మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 542 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ ఎస్. భానుప్రకాష్ తెలిపారు.మండల కేంద్రంలోని కేజీబీవీలో 42 మందికి 42 మంది పాసయ్యారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. యశస్విత 575, కేజీబీవీకి చెందిన సీహెచ్ శ్రావణి 571 మార్కులు సాధించారు.
- గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన టి. అమృత వర్షిణి 580 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన గుసిడి రేణుక 577 మార్కులు సాధించింది, కాపుశంబాం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పప్పల పావని 577 మార్కులు సాధించింది.కోనూరుఉన్నత పాఠశాలలో 63 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. శివరాం పాఠశాలలో 55 మందిలో 54 మంది, వెదుళ్లవలసలో 30 మందిలో 28 మంది గరివిడి హైస్కూల్‌లో 101 మందిలో 90 మంది, తోండ్రంగిలో 69 మందిలో 62 మంది, కాపుశంభాంలో 36 మందికి గాను 32 మంది, కొండలక్ష్మీపురంలో 23 మందిలో 20 మంది, దేవాడలో 21మందిలో 18మంది తాటిగూడ లో 27 మందికి 22 మంది, కొండపాలెంలో 48 మందికి గాను 36 మంది, గరివిడి కేజీబీవీలో42 మంది విద్యార్థినులకు 40 మంది ఉత్తీర్ణత సాధించారు. గజపతినగరం మండలంలోని మరుపల్లి మోడల్ స్కూల్ నుంచి 81మంది పరీక్షలకు హాజరు కాగా 80 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ జి.ఈశ్వరరావు తెలిపారు. 588మార్కులతో ఇమంది తపస్విని ప్రథమస్థానంలో, 587 మార్కులతో పైలా మనీషారాణి ద్వితీయ స్థానం, తెలుగింటి ప్రణతికి 586 మార్కులతో తృతీయస్థానం సాధించారు.
- బొండపల్లి మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) నుంచి 503 మంది పరీక్షలకు హాజరు కాగా 475 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓలు శోభా రా ణి, అల్లు వెంకటరమణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి బొండపల్లి హైస్కూల్ విద్యార్థిని పూడి యామిని 589 మార్కులతో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలి చింది. దేవుపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థిని డి.తేజశ్విని 587 మార్కులతో ద్వితీయస్థానంలో, గొట్లాం హైస్కూల్ విద్యార్థి ఐ.వేణు 576 మార్కులతో తృతీయస్థానంలో నిలిచాడు.
- ఎల్.కోట మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక గురుకుల పాఠశాలకు చెందిన 488 మంది పరీక్షలకు హాజరుకాగా 460 మంది ఉతీర్ణత సాధించారని ఎంఈఓ కూర్మారావు తెలిపారు. అలాగే ప్రైవేట్ స్కూళ్లకు చెందిన 29 మంది విద్యార్థుల్లో 27 మంది ఉతీర్ణత సాధించారు.

కవలలకు సమాన మార్కులు


బి.కుసుమ


బి.కుమారి

లక్కవరపుకోట మండలంలోని జమ్మాదేవిపేట జ్యోతిరావుపూలే ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి చదివిన కవల పిల్లలు బొడ్డు కుసుమ, కుమారికి సోమవారం విడుదలైన పరీక్షల ఫలితాల్లో ఇద్దరికీ సమానంగా మార్కులు వచ్చాయి. ఇద్దరికీ 531 చొప్పున మార్కులు సాధించారు. వీరి స్వగ్రామం చందులూరు. తల్లిదండ్రులు చంద్రరావు, వరలక్ష్మి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.


ఎస్.కోట మండలంలోని వెంకటరమణపేట హైస్కూల్ టాపర్‌గా నిలిచిన దిలీప్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


ఎస్.కోట మండలంలోని ధర్మవరం హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


పదోతరగతి ఫలితాల్లో విజయ సంకేతాన్ని చూపుతున్న పురిటిపెంట బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, హెచ్‌ఎం రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు

- కొత్తవలస మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎం.వర్షిని 592 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. డి.శ్రావ్య 585 మార్కులు, టి.జగదీష్ 583, పి.మేఘన 582, కె.సాహితి 582 మార్కులు సాధించారు.కొత్తవలస కేజీబీవీ విద్యార్థులు శతశాతం ఉతీర్ణత సాధించారు. ఎం .హేమ 564మార్కులతో పాఠశాలకు ఫస్ట్ వచ్చింది. పి.శ్రావంతి 557,జి.గాయత్రి 550 మార్కులు సాధించారు.
- వేపాడ మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలు, ఒక ప్రైవేటు పాఠశాల నుంచి 386 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 364 మంది ఉత్తీర్ణత సాధించారు. వేపాడ మోడల్ స్కూల్, కొండగంగుబూడి గిరిజన ఆశ్రమ పాఠశాల, వావిలపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఎం.యామిని 586 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన యు.ఎర్రినాయుడు 582, జి.మేఘన 581మార్కులు సాధించారు.
- జామి మండలంలోని 5 ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ నుంచి 470 మంది పరీక్షలకు హాజరు కాగా 447 మంది ఉత్తీర్ణత సాధించారు. కుమరాం కేజీబీవీ, విజినిగిరి, ఉన్నతపాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులయ్యారు. కుమరాం ఉన్నతపాఠశాల విద్యార్థి కె.యశ్వంత్ 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ఇదే పాఠశాలకు చెంది అబ్దుల్ వజిద్ 587, పి.జాహ్నవి 584 మార్కులు సాధించారు.కుమరాం కేజీబీవీ విద్యార్థిని కె. హారిక 582, విజినిగిరి హైస్కూల్‌లో కె.రవిచంద్ర 526 మార్కులు జామి హైస్కూల్‌లో, బి.దేవిక 576 మార్కులతో స్కూల్ ఫస్ట్ సాధించింది.అలమండ బాలురు హైస్కూల్‌లో ఎస్.కార్తీక్ 536 మార్కులు, .అలమండ బాలికల ఉన్నతపాఠశాలలో జి.హిమబిందు 501 మార్కులు, లొట్లపల్లి ఉన్నతపాఠశాలలో పి.బ్లెస్సీ563 మార్కులతో పాఠశాలల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు.
- గంట్యాడ మండలంలో 14 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 720 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 653 మంది ఉత్తీర్ణులయ్యారు. బోనంగి, నరవ జ్యోతిభా పూలే పాఠశాల, కొటారుబిల్లి కేజీబీవీ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. నరవ జ్యోతీబా పూలే పాఠశాలకు చెందిన గోపి శెట్టి తరణి 589 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మదనాపురం మోడల్ స్కూల్ విద్యార్థిని బి.వనిత 584 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. పెదవేమలి ఉన్నత పాఠశాలకు చెందిన గండి ప్రవీణ్ 573 మార్కులతో తృతీయ స్థానం సాధించాడు.
- దత్తిరాజేరు మండలంలో 11 ప్రభుత్వ పాఠశాల నుంచి 469 మంది పరీక్షలకు హాజరుకాగా 447 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్‌గా 586 మార్కులతో షికారుగంజి మోడల్ స్కూల్ విద్యార్థిని పి.గాయత్రి నిలిచింది. మోడల్ స్కూల్ నుంచి ఆర్.యోగేంద్ర 583, వి.గణపతి 571 మార్కులు సాధించారు.కె.కొత్తవలస గురుకుల పాఠశాల నుంచి కె.శివశంకర్ 582 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. అదే పాఠశాల విద్యార్థి వై.ఉదయ్‌కిరణ్, 580 మార్కులు సాధించాడు.
- శృంగవరపుకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 531 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 471 మంది ఉత్తీర్ణత సాధించారు. వెంకటరమణపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం.దిలీప్‌కుమార్ 582 మార్కులు, ధర్మవరం హైస్కూల్ విద్యార్థి జి.ప్రేమ్‌కుమార్ 581, తాటిపూడి గురుకుల పాఠశాల విద్యార్థిని టి.కావ్యశ్రీ 580 మార్కులు సాధించారు.


ఎల్.గీతిక, మార్కులు: 583, చీపురుపల్లి బాలికోన్నత పాఠశాల | బి. నళిని, మార్కులు: 580, చీపురుపల్లి బాలికోన్నత పాఠశాల | గుడివాడ సరస్వతి, మార్కులు: 589, గర్భాం మోడల్ స్కూల్ | కొప్పల నీలేష్, మార్కులు: 586, గర్భాం మోడల్ స్కూల్ | ఎలకల అశ్విని, మార్కులు: 581 మెరకముడిదాం కేజీబీవీ


అమృతవర్షిణి, 580, గరివిడి హైస్కూల్ | డి.శ్రావ్య, మార్కులు: 585 కొత్తవలస మోడల్ స్కూల్ | టి.జగదీష్, మార్కులు: 583 కొత్తవలస మోడల్ స్కూల్ | పి.మేఘన, మార్కులు: 582 కొత్తవలస మోడల్ స్కూల్ | కె.సాహితి, మార్కులు: 582 కొత్తవలస మోడల్ స్కూల్


గుషిడి రేణుక, 579, గరివిడి హైస్కూల్ | డి.తేజశ్వని, మార్కులు: 587 దేవుపల్లి హైస్కూల్ | కె.హారిక, మార్కులు: 582 కుమరాం కేజీబీవీ | పల్లి.జాహ్నవి, మార్కులు 584, కుమరాం హైస్కూల్ | బి.వనిత, మార్కులు: 584, మదనాపురం మోడల్ స్కూల్


టి.గాయత్రి, మార్కులు: 586, షికారుగంజ మోడల్ స్కూల్ | ఆర్.యోగేంద్ర, మార్కులు: 583, షికారుగంజి మోడల్ స్కూల్ | కె.శివశంకర్, మార్కులు: 582, కె.కొత్తవలస గురుకుల పాఠశాల | కోటేశ్వరరావు, మార్కులు: 581, కె.కొత్తవలస గురుకుల పాఠశాల | వై.ఉదయ్‌కిరణ్, మార్కులు: 580, కె.కొత్తవలస గురుకుల పాఠశాల


ఎం.యామిని, మార్కులు: 586, వేపాడ మోడల్ స్కూల్ | యు.ఎర్రినాయుడు, మార్కులు: 582, వేపాడ మోడల్ స్కూల్ | జి.మేఘన, మార్కులు: 581, వేపాడ మోడల్ స్కూల్ | పైలా మనీషారాణి, మార్కులు: 587, మరుపల్లి మోడల్ స్కూల్ | తెలుగింటి ప్రణతి, మార్కులు: 586, మరుపల్లి మోడల్‌స్కూల్

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి


కృష్ణాయుదుపేటలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


కృష్ణాయుదుపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి, కృష్ణారాయుడుపేట గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. జయహో జగన్ నినాదాలతో ప్రచార ర్యాలీ హోరెత్తింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నాడు–నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందిస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ పాలన సాగించిన సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ప్రతొ ఒక్కరూ రెండు ఓట్లు వేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షు డు ముమ్మలూరి జగ్గుబాబు, సర్పంచ్ నౌడు అరుణ, వైస్ ఎంపీపీ ఏ.ఈశ్వరరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి,, జేసీఎస్ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, నాయకులు బాలబాబు, ఎస్.వెంకటరావు, ఏ.పైడిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బీ-ఫామ్ అందుకున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


సుబ్బారెడ్డి నుంచి బీ-ఫామ్ అందుకొంటున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

దత్తిరాజేరు: గజపతినగరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పార్టీ బీ-ఫామ్‌ను ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా విశాఖపట్నంలో సోమవారం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

2019 ఎన్నికలకంటే అధిక మెజార్టీతో విజయం సాధించి, సీఎం జగన్‌కు బహుమతిగా అందజేస్తానని అన్నారు.

సైక్రియాట్రిస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీరామ్మూర్తి

విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని సాయి ఆస్పత్రిలో ఉచితంగా అందిస్తున్న సైకియాట్రిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సాయి ఆస్పత్రి ఎం.డి డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి తెలిపారు. న్యూరో సైకియాట్రిస్ట్ సేవలను సోమవారం ఆయన ప్రారంభిచారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖకు చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ నిహాల్ సాయి ఆస్పత్రిలో సేవలు అందిస్తారని తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వివిధ రకాల చికిత్సలను సైతం సాయి ట్రస్టు ద్వారా ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నిహాల్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలను చూపిస్తున్న ఎం.లింగాల వలస వలంటీర్లు

దత్తిరాజేరు: మండలంలోని ఎం.లింగాలవలస గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రకుమారికి తమ రాజీనామా పత్రాలను సోమవారం అందజేశారు. రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ తమకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. ఆయన్ని రెండో సారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రచారం చేయడానికి విధుల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

నేడు పుస్తకాల పంపిణీ

విజయనగరం టౌన్: ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురజాడ స్వగృహంలో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సహజ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ఎన్‌కే బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక ప్రేమికులందరూ తమకు నచ్చిన పుస్తకాన్ని ఉచితంగా తీసుకోవచ్చన్నారు.

అండగా ఉన్నవారిని గెలిపించండి

- వైఎస్సార్‌సీపీ నాయకులు


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెరకముడిదాం: ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఎస్‌వీ రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, సంగంరెడ్డి వెంకటలక్ష్మి, కేఎస్‌ఆర్‌కే ప్రసాద్ కోరారు. మండలంలోని సోమలింగాపురం పంచాయతీ మధుర గ్రామమైన గొల్లల మర్రివలసలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎస్. సీతారామరాజు, ఎస్. కృష్ణమూర్తిరాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎండల్లో తిరగవద్దు..


కరకవలస పాఠశాలలో విద్యార్థిచే చదివిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండల్లో తిరగకుండా, ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బాలభాస్కరరావు సూచించారు. మండలంలని సోంపురం, కరకవలస ప్రాథమిక పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలచే ఇంగ్లిష్ చదవడం, రాయించడం చేశారు. అలాగే మంచి ఫలితాలు సాధించేందుకు పలు సూచనలు చేశారు. కరకవలసలో ఎలక్షన్ సిబ్బంది కోసం నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు.

28న సివిల్స్ పరీక్షలపై అవగాహన సదస్సు

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో ఈ నెల 28వ తేదీన సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లోలుగు సుశీల మెమోరియల్ ఫౌండేషన్ అధినేత లోలుగు మదన్ ఓ ప్రకటనలో సోమవారం వెల్లడించారు. ఫౌండేషన్ స్థాపించి, ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్, వివిధ రంగాల్లోని ప్రముఖులు హాజరుకానున్నార న్నారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, మెరిట్ సాధించే పేద బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయడం లక్ష్యంగా ఫౌండేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా 8 మంది మెరిట్ విద్యార్థులకు ఢిల్లీలోని నెక్స్ట్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ అందించామన్నారు.